MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 10-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి చేసిందేమీ లేదు

- మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- డిసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహ ఆవిష్కరణకు

ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) మే 09:



ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో స్వర్గీయ డిసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సందర్భంగా మిట్టపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీ.శే రాయల శేషగిరిరావు విగ్రహ ఆవిష్కరణకు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో ధాన్యం

2లో

# ఇటుక బట్టీ యజమానుల మధ్య ఘర్షణ, దాడి....?



**పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ న్యూస్ :** పెద్దపల్లి / సుల్తానాబాద్, మే 09: చెరువు మట్టి తరలింపుకు అనుమతి తెచ్చుకున్న ఇద్దరి ఇటుక బట్టీ యజమానుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది.అయితే జిల్లాలో వాణిజ్య అవసరాలకు చెరువు మట్టి తరలింపు విధివిధానాల పైజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఏప్రిల్ 10న సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ లో చెరువు మట్టి కోసం అనుమతులు తెచ్చుకున్న ఇటుకబట్టి యజమానులు చెరువు నుంచి మట్టి తీసుకునే క్రమంలో ఓ ఇటుక బట్టీ యజమాని మరో ఇటుక బట్టీ యజమాని పై దాడి చేసిన ఘటన జరిగినట్టు స్థానికులు తెలిపారు. ఈ ఘర్షణపై బాధిత వర్గానికి చెందిన ఇటుక బట్టీ యజమాని కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్టు సమాచారం. కలెక్టర్ ను కలిసి బాధిత ఇటుక బట్టీ యజమాని ఏదైనా రిప్రజేంటేషన్ ఇచ్చారా...? కలెక్టర్ ఏవిధంగా స్పందించారు...? పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రూ. 10 లక్షల గంజాయి పట్టివేత..

-20.6 కేజీల గంజాయి, కారు స్వాధీనం..



**సంగారెడ్డి , (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర ఔరంగబాద్‌లోని ఒక కంపెనీలో అపరేటర్‌గా పని చేస్తాడు. వస్తున్న జీతం సరిపోవడం లేదని గంజాయి వ్యాపారంలోకి దిగాడు రెండేళ్లుగా ఉద్యోగం తో పాటు గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. 2023లో ఒకమారు గంజాయి రవాణ చేస్తూ అబుల్లాపూర మెట్‌లో ఒకసారి పట్టుబడ్డాయి ఈ కేసులో జైలుకు కూడ వెళ్లి వచ్చాడు. ఐనా గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్న జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సేన్ మరోమారు గంజాయిని తరలిస్తూ ఎస్ టి ఎఫ్ ఏ టీమ్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన వెలుగులోకి వచ్చింది. జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సేన్ అనే వ్యక్తి సీలేరు నుంచి గంజాయిని తీసుకొని మహారాష్ట్రలోని పలుప్రాంతాల్లో అమ్మకాలు సాగిస్తూ ఉంటాడు. లక్ష్మీబాయి అనే మహిళ వద్ద 20.6 కేజీల గంజాయిని తీసుకొని జాతీయ రహదారి 65లో సంగారెడ్డి పోతురెడ్డిపల్లిలోని పల్లవి అపార్ట్‌మెంట్ ప్రాంతంలో కారులో వెళ్తుండగా గంజాయిని ఎస్ టి ఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి టీమ్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసుల్లో గంజాయిని కొనుగోలు చేసి అమ్మకాల కోసం తీసుక వెలుతున్న జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సేన్, గంజాయి అమ్మకాలు జరిపిన లక్ష్మీబాయి, కృష్ణ కొన అనేవ్యక్తులపై కేసు నమోదు చేశారు. కారు, గంజాయి, నిందితుడు జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సేన్ అరెస్టు చేసి సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డితెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 10 లక్షలు ఉందని తెలిపారు.

# ఆన్ లైన్ గేమ్స్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎల్బీనగర్ (క్రైమ్ మిర్రర్):** ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనస్థలిపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు ప్రజలకు సూచించారు. శుక్రవారం మసూరాబాద్ డివిజన్ లోని సహారా రోడ్లులో ఆన్ లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని, బెట్టింగ్ లు ఆడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అదేవిధంగా ప్రయాణంలో హెల్మెట్లు ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రజలను కోరారు.లక్షకు రెండు లక్షలు ఇస్తామని ఆశ చూపే మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ గిరీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# నర్సింగ్ అధికారుల అధ్వర్యంలో రక్తదానం

**నాగర్ కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ నర్స్ ల దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్. ఆర్.రఘు ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. రఘు మాట్లాడుతూ రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హనుమంతరావు (59) పలుమార్లు రక్తాన్ని స్వయంగా ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని,రక్తదానం చేయడంతో నూతన ఉత్తేజితం ఏర్పడుతుందని,రక్త కణాలు తిరిగి పునరుత్పత్తి కావడం జరుగుతుందని అన్నారు. భారత్,పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృశ్య రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రస్తుత పరిస్థితులను అనుసరించి రక్తనిల్వలను అధిక మొత్తంలో సేకరించి ఉంచాలని తెలియజేశారు. అవసరమైతే సైనికులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రాంతవాసులు స్వచ్ఛందంగా ప్రతి రోజు జిల్లా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్లో రక్తదానం చేసి వారికి తోడ్పాటు కావాలని సూచించారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.వారి స్ఫూర్తితోనే ఈరోజు రక్తదాన శిబిరం జరిగిందని, స్వయంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణాపాయ స్థితిలో తోడ్పాటు అవుతున్నారని,ప్రత్యేకంగా అభినందించారు.నర్సింగ్ అధికారుల సిబ్బంది ఆసుపత్రిలో రోగులకు సేవలతో పాటు,ప్రత్యేక శిబిరాలలో రక్త దానం చేయడం పుణ్యకార్యమని అన్నారు.జిల్లా ఆస్పత్రిలో ప్రసవాలకు వచ్చిన గర్భిణీలకు మరియు ఆర్థోపెడిక్,సాధారణ శస్త్ర చికిత్సలకు రోగులకు నిత్యం పాజిటివ్ గ్రూపులతో పాటు నెగటివ్ గ్రూప నిల్వలను అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన




తెలిపారు.సాధారణ బ్లడ్ బ్యాంక్ నుండి కల్వకుర్తి అచ్చంపేట బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ సెంటర్లకు కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు రక్త నిధి సేకరణ నర్సింగ్ సిబ్బందితో జరుగుతున్నట్లు జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జానకిదెవి,కార్యదర్శి యం.ఆనంద్, జోన్ ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి లు తెలిపారు. నేటి శిబిరంలో 40 మంది నర్సింగ్ ఆఫీసర్లు,10మంది ఇతరులు రక్తదానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ అధికారులు డాక్టర్ సి.హనుమంతరావు,డాక్టర్ ప్రశాంత్, అజీమ్,బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.రోహిత్, డాక్టర్ అనిత,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నిర్మల,అమృత,పద్మ ,సునీత,నర్సింగ్ ఆఫీసర్లు మన్మోహన్ రెడ్డి, రామాంజనేయులు, హరికృష్ణ, రాజశేఖర్, రాజు,మహేష్, పుష్పలత, చెన్నకేశవులు, ఉమాదేవి, సరస్వతి,జ్ఞానేశ్వరి, సువేద, రేవతి,కవిత,కిరణ్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆంజనేయులు, ఫయాజ్ షాకీర్, పి.రామకృష్ణ,హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టీ.యాదగిరి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాక్ పై దాడులతో ప్రపంచానికి సత్తా చాటిన భారత్



**మఖ్తల్(క్రైమ్ మిర్రర్):** పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలతో పాటు మన దేశంపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాక్ ఆర్మీ పై భీకరమైన దాడులను జరిపి, ఉగ్రవాదాన్ని అంతం చేసే దిశగా భారత్ ప్రపంచానికి మన సత్తా చాటిందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత 20 రోజుల క్రింద పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మంది అమరుల ఆత్మలకు నిజమైన శాంతి కలిగేలా భారత త్రివిధ దళాలు పాక్ పై దాడులను జరిపి అనుకున్న లక్ష్యాన్ని సాధించారని వారు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని ప్రజలు సుఖ:శాంతులతో జీవనం గడుపుతుంటే, పాక్ ఉగ్రవాద ముఠాలు దాడులకు పాల్పడి కల్లోలం రేపడం జరిగిందన్నారు. దీనికి ప్రతిగా పాక్ పై భారత్ యుద్ధం ప్రారంభించిందని వారు అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపే వరకు భారత త్రివిధ దళాలు నిరంతరాయంగా యుద్ధం చేయాలని, వారికి ప్రతి భారతీయుడు సంపూర్ణ మద్దతును తెలియజేయాలని వారు అన్నారు. దేశంలో ఉంటూ దేశద్రోహానికి పాల్పడే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారన్నారు. పార్టీలు, సంస్థలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దేశ భద్రతకై తమ వంతు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జయానంద్ రెడ్డి, రమేష్, నల్లె నరసప్ప, తిమ్మప్ప, బస్వరాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి చేసిందేమీ లేదు

కొనుగోలు జరగడం లేదు.17 నెలల్లో జిల్లాకు ఏం జరిగిందో ప్రజలు ఆలోచన చేయాలి.కేసీఆర్ ప్రజల కోసం సీతారామా ప్రాజెక్ట్ తెస్తే ఆ నీళ్ళు నెత్తిన జల్లుకునారు కానీ ప్రజలకు ఏమి చేయలేదు.ఉప ముఖ్యమంత్రి భట్టి అఫిడవిట్ నోట్‌లు అబద్ధపు హామీలు అన్ని ఇచ్చాడు.తప్పకుండా ఇచ్చిన హామీని 100 రోజుల్లో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు.కేసీఆర్ కిట్ అనే పథకం అద్భుతమైన పథకం.కాంగ్రెస్ వచ్చాక ఆ పథకం ఎత్తేశారు.రైతుబంధు గురించి ఆనాడు రెండు పంటలకు ఇస్తావా? అని అడిగిన రేవంత్ నేడు ఒక్క పంటకి కూడా ఇవ్వడం లేదు.రైతు రుణమాఫీ లేదు, షాది ముబారక్ లేదు.వాళ్ళు చెప్పిన ఏ హామీ అయినా నెరవేర్చరా?.మార్పు బాగుందా? మార్పు కావాలని జిల్లా మొత్తం కాంగ్రెస్‌కి ఓటేశారు.కాంగ్రెస్‌ను నమ్మి మంచి మంచి నాయకులను ఓడగొట్టారు.10 ఏళ్ల పాలన చేసిన కేసీఆర్‌ను కాదని కాంగ్రెస్ విసిరిన ఆనందమైన వలలో చిక్కుకున్నారు.6 గ్యారెంటీలు కాకుండా 420 హామీలు ఇచ్చారు.నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసా.ఎవరూ కూడా రేవంత్ రెడ్డి లాంటి దివాళాకోరు మాటలు మాట్లాడలేదు.ఢిల్లీకి పోతే దొంగలాగా చూస్తున్నారంటున్నా రేవంత్ దొంగను దొంగాలగే చూస్తారు కదా అన్నారు.ఢిల్లీలో అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. అపాయింట్మెంట్ ఇస్తే చెప్పులు ఎత్తుకుపోతాడని అంటున్నారు.జూన్, జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారని తెలుస్తుంది.ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజల్లో ఉండాలి.ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చాటాలి.ఢిల్లీ పార్టీలను నమ్మొద్దు అని కేసీఆర్ చిలక్కి చెప్పినట్టు చెప్పారు.ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా మీకోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే.రాబోయే రోజుల్లో మన ఇంటి పార్టీ మన తెలంగాణ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కందాల ఉపేందర్ రెడ్డి రాయల శేషగిరి తనయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలు నిండిపోవడంతో రోడ్లపై పరిస్థితి ఇదీ...

**నిండిపోయిన డ్రైనేజీలతో రోడ్డుపై చేరిన మురికినీరు**

**బాటసారులకు అవరోధంగా మారిన మురికి వ్యర్థాలు**

**రోడ్డుపై చెరువును తలపిస్తున్న మురికి నీరు**

**యాచారం, (క్రైమ్ మిర్రర్):** డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి స్తంభించి పోవడం వల్లే మురికి నీటి వ్యర్థాలు ప్రధాన రహదారుల్లోకి వచ్చి చేరుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. మండల పరిధిలోని నానక్ నగర్ లో ప్రభుత్వ పాఠశాల వద్ద మురికి నీటి వ్యర్థాల పరిస్థితి ఇది. ఆయా వీధుల్లో ఉన్న డ్రైనేజీలు మురికి నీటితో నిండుకొని మురికి నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక రోడ్డుపై మురికి నీటి నిల్వలు నిలిచిపోయి పాదాచారులకు, బాటసారులకు రోడ్డు దాటలేని పరిస్థితిలో తీవ్ర అవరోధంగా నిలిచాయని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత నివ్వాలని అధికారులు చెబుతున్న గ్రామంలో మాత్రం అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్లే పారిశుద్ధ్య పరిస్థితి అధ్వాన్నంగా తయారయిందన్నారు. డ్రైనేజీల నిర్వహణ పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లే తరచూ ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. డ్రైనేజీ విషయంలో తలెత్తుతున్న సమస్యల్ని గుర్తించి రోడ్డుపై మురికి నీటి వ్యర్థాల నివారణకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరారు.



# కులగణన బిల్లును పార్లమెంటులో ఆమోదించినందుకు ప్రధానమంత్రి మోడీ కి పాలాభిషేకం

▭ ముత్యాల నర్సింగరావు

**హైదరాబాద్, మే 09(క్రైమ్ మిర్రర్):** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే జనగణనతో పాటు కులగణన చేస్తామని లోక్ సభలో బిల్లును ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు. హైదరాబాద్ బర్కత్ పూర చౌరస్తాలో శు క్రవారం ముత్యాల నర్సింగరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు. ఈసందర్భంగా అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కుల గణన చేస్తున్నందుకు పాదాభివందనం తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు .రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని కూడా పరిశీలించి ఆర్డినెన్సును జారీ చేయాలని కోరారు. పహల్గావ్ ఉగ్రదాడిలో మరణించిన టూరిస్టుల కుటుంబాలకు ప్రతీకార చర్యగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సింధూర్ ఆపరేషన్ తీరు సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. రాహుల్ గాంధీ బీసీ డిక్లరేషన్ ను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి



కుల గణన చేపట్టిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ రాహుల్ గాంధీ కి,జాతీయ ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్ కి ధన్యవాదాల లెటర్లు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జనగామ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొలాస శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు కొౖట్ర సంపత్, జిల్లా సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ,నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లనర్వ శ్రీశైలం, చాకలి వెంకటయ్య,కోలిపాక ప్రశాంత్, సి హెచ్ రాములు , సి హెచ్ భారత్ , సిహెచ్ నవీన్ కుమార్, సి హెచ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# టీయుడబ్ల్యూజే (హెచ్-143) మండల కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల టీయుడబ్ల్యూజే (హెచ్-143) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జరిగిన ఆసంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చిట్యాల మండల అధ్యక్షుడిగా కారంపూరి మధు (హెచ్ఎంటీవీ),ఉపాధ్యక్షుడుగా బొడిగె విజయ్ కుమార్ (వార్త రూరల్), ప్రధాన కార్యదర్శిగా వాసా రామ్మోహన్ (వార్త టౌన్),కోశాధికారి గా చెన్నోజు చంద్రశేఖర్ (ప్రజాజ్యోతి) కార్యదర్శిగా అంతటి శ్రీను (టీవీ9) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు,చిర్రబోయిన మల్లేష్, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి లు వ్యవహరించారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు యూనియన్ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు మధు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ యూనియన్ ని అందరి సహకారంతో బలోపేతం చేస్తామని తెలిపారు. ఎన్నికకు



సహకరించిన యూనియన్ ప్రతినిధులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జిట్టా నరేష్,కొల్లోజు శ్రీకాంత్,మెండె వెంకన్న,రేగొండ వేణుమాధవ్,గుండ్లపల్లి వెంకన్న,చెరుపల్లి శ్రీనివాస్, మూడ వెంకటాద్రి,కాలిన శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడి దారుణం

▭ తెలంగాణా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**భువనగిరి టౌన్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ నగరంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి దారుణమని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా అన్నారు. పోలీసుల దాడిని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల పై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయని,అక్రమ అరెస్టులతో పత్రికలు, జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని,ఎలాంటి నోటీసులు లేకుండా ఎడిటర్ ఇంటిపై పోలీసులు దాడులు చేయడం,రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛా ప్రకటనపై దాడి చేయడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్ప పత్రికలు, పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం దారుణ చర్య అన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,టిజెయు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

▭ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని వెలువర్తి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులను కొనుగోలు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు దానిని కొనుగోలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు, లారీల కొరత లేకుండా చూడాలని, వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోల్లలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డియం సివిల్ సప్లై కార్పోరేషన్ హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, డిపీఆర్డి సునీల్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు, రైతులు, నాయకులు పాల్గోన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం

▭ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో 67 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిలు తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం తరఫున సహాయం అందించేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా 27 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్, బద్దం సంజీవరెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, జక్కా జంగారెడ్డి, గరిసె రవి, పల్సం సతీష్, బాతరాజు బాల నరసింహ, బెలిదే నాగేశ్వర్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, గంగాపురం దైవ దినం మైసోల్లా ప్రవీణ్, డిప్యూటీ తహసిల్దార్ పల్లవి, ఎన్ఆర్ఐ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఆపరేషన్ సింధూర్'' లో భారత సైన్యానికి విజయం చేకూర్చాలంటూ మత్స్యాద్రిలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో ధైర్యముగా పోరాడుతుండగా వారికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు భారత సైన్యానికి విజయం చేకూర్చాలంటూ శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ హత్నూర మండల అధ్యక్షుడిగా నాగప్రభు గౌడ్ తిరిగి ఎన్నిక




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 09:** శుక్రవారం నాడు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో హత్నూర మండల అధ్యక్షుడిగా నాగప్రభు గౌడ్ కి నియామక పత్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ.. మరోసారి మండల అధ్యక్షుడిగా నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి, మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దస్ మల్లేష్ గౌడ్ కి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ యాదవ్ కి, రఘువీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిట్ల మహేష్, చంద్రం గౌడ్, రాజేష్, కుమార్, హనుమంతు, రామ్ రెడ్డి, బిజెపి నాయకులు నగేష్ గౌడ్, పాల్గొన్నారు.

# సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతన బూత్ కమిటీల ఎన్నిక



**సంస్థాన్ నారాయణపూర్, మే 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలోని 5 బూత్ లకు బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 83వ బూత్ అధ్యక్షులుగా కట్టెల మల్లేష్ ,84వ బూత్ అధ్యక్షులుగా బూస ఆంజనేయులు గుప్త, 86వ బూత్ అధ్యక్షులుగా కేసాని జైపాల్ యాదవ్,87వ బూత్ అధ్యక్షులుగా పసుల రాజుగౌడ్,88వ బూత్ అధ్యక్షులుగా ఎల్లంకి యాదగిరి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కాగా 85వ బూత్ అధ్యక్షులుగా కట్కూరి లింగస్వామి గౌడ్ ని ఇదివరకే ఎన్నుకోవడం జరిగింది. తధనంతరం నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మా బూత్ లలో భారతీయ జనతా పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర నర్సింహా గౌడ్,బండమీది కిరణ్ ముదిరాజ్,గుండె మల్లేష్ యాదవ్, బూస శ్రీనివాస్ గుప్త,వీరమళ్ళ నర్సింహా గౌడ్, బాలగోని యాదయ్య గౌడ్, ఎల్లంకి శ్రీనివాస్ గౌడ్,గుండె జంగయ్య యాదవ్ ఎల్లంకి శ్రీకాంత్ గౌడ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలానగర్ సీఐ నరసింహ రాజుకి శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు



**బాలానగర్, (క్రైమ్ మిర్రర్): :** ప్రజల చేత మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ను కూకట్ పల్లి నియోజకవర్గం ఐయన్ టియుసి అధ్యక్షులు కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే తో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ 10 మంది పోలీసు అధికారుల్లో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహరాజు ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాత్రం బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు మొదటి స్థానంలో నిలిచారు. మూడు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న పోలీసు స్టేషన్ అధికారుల గురించి వచ్చిన పనితీరును, ఫీడ్ బ్యాక్ లను గత ఎనిమిది నెలల కాలంలో బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ప్రజల నుండి ఉత్తమమైన మన్ననలు పొందడంలో మొట్టమొదటి స్థానంలో నిలిచినట్లు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.డ.భ్యు యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ బాబు, వైసెప్రెసిడెంట్ కుతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా?



- ఫాతిమా కాలేజీపై చర్యలేవి?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** హైదరాబాద్ లోని సల్కం చెరువులో 40% ఆక్రమించి అక్రమంగా నిర్మించిన ఒవైసీ కి చెందిన ఫాతిమా మహిళా కాలేజీని ఎందుకు కూల్చడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రశ్నించారు. పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైడ్రా పేరిట నిరుపేదలకు ఇళ్లను కూల్చి నిలువ నీడ లేకుండా చేసిన ప్రభుత్వం ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు స్పందించడం లేదని పరీక్షలు అయిపోయి దాదాపు యాభై రోజులు కావస్తున్న ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదన్నారు బిజెపి నాయకులు ఇట్టి విషయాన్ని గుర్తు చేస్తే ఒవైసీ భజన చేయానిదే బిజెపి వాళ్లకు పొద్దు గడవదు అని కాంగ్రెస్ నాయకులు వెటకారంగ మాట్లాడడం చూస్తే కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని మరోసారి రుజువయిందని అన్నారు. మళ్లీ నెల రోజులైతే విద్యాసంస్థలు పునఃప్రారంభం అవుతాయని మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారని హైదరాబాద్ లోని పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయం తగదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఒవైసీకి చెందిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు.ఈవిషయంపై కాంగ్రెస్ పెద్దలు ఎందుకు మాట్లాడడం లేదని ఒవైసీ సోదరులు,ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా మేనల్లుళ్ళు అవుతారా ఏంటి అని ఘాటుగా ప్రశ్నించారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మండల నాయకులు కోట మల్లేశం, తోడేటి గట్టయ్య, తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్




# పాకిస్తాన్ కు మద్దతుగా పోస్టులు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హైదరాబాదులో యువతీ పాకిస్తాన్ కప మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో బిజెపి నేతలు అ యువతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పహల్గమ్ ఉగ్ర సంఘటనతో యుద్ధం లాంటి పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో కొందరు దురుద్దేశపూర్వకంగా భారత్‌కు వ్యతిరేకంగా పోస్టులు చేస్తున్నారని, హైదరాబాద్‌లో కూడా అలాంటి పోస్టులు చేయడంతో బీజేవైఎం నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, అనిత రెడ్డి, నెల్లికంటి గోపి ఆధ్వర్యంలో బిజెపి నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసిన అమ్మాయిపై హయసదన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఉంటున్న కొందరు పాకిస్తాన్ ప్రేమికులుగా పాకిస్తాన్ కి సపోర్ట్ గా పాకిస్థాన్ వాళ్ళు నా అన్నదమ్ములు నా అక్క చెల్లెలు వారికి అల్లా ఎప్పుడు అండగా ఉంటారని ఈ హైదరాబాదు ఇస్లామిక్ రాష్ట్రము మీరు ఇక్కడ ఎందుకు ఉన్నారని హిందువులని అనడం, ఇలాంటి పిచ్చి పిచ్చి వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో పెట్టడం జరిగిందని, భారతదేశంలో ఉంటూ భారతీయుల పైన కపట ప్రేమ చూపిస్తూ పాకిస్తాన్ పై ప్రేమను చూపిస్తూ ఇలా పోస్టులు పెట్టి అవమానించడం ఇది ఒక దేశద్రోహ చర్యగా భావిస్తూ నిరసనగా ఆ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి ఆ అమ్మాయిని సస్పెండ్ చేయడం జరిగిందని అనంతరం ఆ కాలేజీ పైన, అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పైన కఠినచర్యలు తీసుకోవాలని ఐయ సదన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## కార్మికుల సమస్యలపై ఈనెల 20న వ్యాప్తంగా సమ్మె.. రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** కార్మికుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వ లక్ష్యంపై దేశవ్యాప్తంగా ఈ నెల 20న ఏఐటీసి పలు కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శుక్రవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఏఐటిసి రాష్ట్ర నాయకుడు పర్వతాలు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం 44 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు కొత్త కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ఈ పోరాటంలో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శంషాబాద్ సిపిఐ నాయకులు నర్రా గిరి తదితరులు పాల్గొన్నారు



# శ్రామిక శక్తి అవార్డు పొందిన కార్మిక నాయకులను సన్మానించిన


- బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి
- గణం నర్సింహ్మా కురుమ

**సంస్థాన్ నారాయణపూర్, మే 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఐఎన్టియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్ లను బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ, సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గణం నర్సింహ్మా కురుమ మాట్లాడుతూ మేడే రోజు హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీసీసీ అధ్యక్షుడు వీ. హనుమంతరావు చేతుల మీదుగా శ్రామికమిక శక్తి అవార్డు అందుకున్న ఐఎన్టియుసి నాయకులకు దక్కిన గౌరవం అని, కార్మిక హక్కుల కోసం గత పది సంవత్సరాల నుంచి అనేక ధర్నా కార్యక్రమాలు ఉద్యమాలు నిర్వహించిన, ఐఎన్టియుసి నాయకులు మునుమందు కార్మిక హక్కుల కోసం ఇలాగే ఉద్యమాలు చేయాలని, కార్మికుల ఆశయాల కోసం ముందు వరసలో ఉండాలని వారికి భవిష్యత్తులో మంచి పదవులు దక్కాలని వారికి మరింత మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు దొల్ల గణేష్, అల్లందేవ్ చెరువు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, యాదగిరి పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, మే 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి–వనజ దంపతుల కుమార్తె ఉష్రశ్రీ – శ్రీకాంత్ వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింధూర్ ఆపరేషన్ కు మద్దతుగా నేడు బిఆర్ఎస్ నేతల భారీ ర్యాలీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సిందూర్ ఆపరేషన్ కు మద్దతుగా బడంగ్పేట్ కార్పొరేషన్ లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ సాయంత్రం 5 గంటలకు



బడంగ్పేట్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి బాలాపూర్ చౌరస్తా వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీ కి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొనడం జరుగుతుందని, దేశం కోసం పోరాడుతున్న సైన్యానికి మద్దతుగా రాజకీయాలకు అతీతంగా చేపడుతున్న ఈ భారీ ర్యాలీకి మహేశ్వరం, కందుకూరు మండలాలతో పాటు బడంగ్పేట్, మీర్పేట్ కార్పొరేషన్ తో పాటు జలపల్లి మున్సిపాలిటీ, ఆర్కే పురం సరూర్నగర్ డివిజన్స్ నుండి పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నేడు మీసేవ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**మద్దూర్ మే 9:-** నేడు నారాయణపేట జిల్లా మీసేవ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని మీసేవ జిల్లా అధ్యక్షులు మహిమూద్ అన్నారు,ఉపాధ్యక్షులు కమ్రుద్దీన్,శంకర్ లు తెలిపారు. ఈ యొక్క నూతన కమిటీ ఎన్నికకు మీసేవ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బైరా శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు హాజరవుతున్నారు. కాబట్టి నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల పాత మీసేవ కేంద్రాల నిర్వాహకులతో పాటు కొత్తగా మంజూరైన మీసేవ నిర్వాహకులు కూడా హాజరు కావాలన్నారు. సమావేశం వేదిక నారాయణపేట జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హై స్కూల్ గవర్నమెంట్ ఆసుపత్రి పక్కన ఉంటుంది. కాబట్టి అందరు మీ సేవ నిర్వాహకులు ఉదయం 10 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాలి. సమావేశ అనంతరం భోజన సదుపాయం కలదు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి త్వరగా చేరుకొని విజయవంతం చేయాలన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపూర్, మే 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 6.45 లక్షల నిధులచే ఆర్వో వాటర్ ప్లాంట్ అలాగే 25 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శుక్రవారం రోజున మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో గ్రామల అభివృద్ధికి లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆర్వో వాటర్ ప్లాంటు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ,మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి,ఏపూరి సతీష్,గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,జక్కిడి జంగారెడ్డి,మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్, ఎండి అక్బర్ అలీ, ముద్దంగుల నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రూ. రెండున్న కోట్ల నిధులతో పైప్ లైన్ల నిర్మాణ పనుల పరిశీలన

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద సుమారు రెండున్నర కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతినగర్ పరిసర ప్రాంతాల నుండి వస్తున్న డ్రైనేజీ నీరు ఎల్లమ్మ చెరువులో కలిసి కలుషితం అవ్వడం వల్ల దోమల బెడద, దుర్వాసన రావడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో పై నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. పైప్ లైన్ నిర్మాణం పూర్తయిందంటే ఎల్లమ్మచెరువులో డ్రైనేజీ నీరు కూడా కలవదు కాబట్టి చెరువు నీరు శుభ్రంగా ఉండి గుబ్బపుడెక్క పెరగడం, దుర్వాసన రావడం, దోమల బెడద వంటి సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, ఎం.ఆర్.కె రెడ్డి, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలి

ఆలయంలో ప్రత్యేక పూజలు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, మే 09 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ సైనికులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదని మానసికంగా, శారీరకంగా వారికి శక్తి ని ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఆ మహా శివుడుకి అభిషేకం నిర్వహించి పవనపుత్ర హనుమాన్ లకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి, కుక్కల రాము ముదిరాజ్, చెరుకు శివశంకర్ గౌడ్, బసవరాజ్, కన్నయ్య, కరుణాకర్, సతీష్, కురుమయ్య, రవి పాల్గొన్నారు.

# బాలానగర్ సీఐ నరసింహ రాజు కి శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు




**బాలానగర్, మే 09 (క్రైమ్ మిర్రర్) :** ప్రజల చేత మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ను కూకట్ పల్లి నియోజకవర్గం ఐయన్ టియుసి అధ్యక్షులు కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే తో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ 10 మంది పోలీసు అధికారుల్లో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహరాజు ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాత్రం బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు మొదటి స్థానంలో నిలిచారు. మూడు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న పోలీసు స్టేషన్ అధికారుల గురించి వచ్చిన పనితీరును, ఫీడ్ బ్యాక్ లను గత ఎనిమిది నెలల కాలంలో బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ప్రజల నుండి ఉత్తమమైన మన్ననలు పొందడంలో మొట్టమొదటి స్థానంలో నిలిచినట్లు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.డ.భ్య యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ బాబు, వైస్ప్రెసిడెంట్ కుతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల దత్తాత్రేయ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ దత్తాత్రేయ కాలనీలో కొలువైన నాగలింగేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవ సందర్భంగా గణపతి హోమం నవగ్రహాల పూజ ధ్వజస్తంభ పూజ నాగలింగేశ్వర స్వామి 54 కలశపూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి శుభప్రదాయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం తో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# దేశ ప్రజలంతా ఏకతాటిపై ఉండి సైనికులకు ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దాం

ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :** పాకిస్తాన్ పై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో గెలవాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని కోరుచూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ 6వ ఫేస్ లోని ఉమా రామలింగేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవంలో పాల్గొని ఉమా రామలింగేశ్వర స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఏకతాటిపై ఉండి సైనికులకు అండగా నిలుద్దామని ప్రతి ఒక్కరం ఒక సైనికుడిగా పోరాడే సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, కాలనీవాసులు అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపూర్, మే 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఈసీ విద్య సాగర్ ఆదర్శ్ పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి -వనజ దంపతుల కుమార్తె ఉషాశ్రీ- శ్రీకాంత్ వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాలకూర సతీష్ గౌడ్,రాచకొండ శ్రీనివాస్ చారి,వీరమల్ల ఓంకార్ గుప్తా, ఇరుకుల్లా ప్రేమ్చందర్ గుప్తా, రాచకొండ రవి చారి,ఉప్పల శ్రీను, తెలంగాణ బిక్షం, చిలువేరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన ఎంపీ కాంటెస్ట్ స్వతంత్ర అభ్యర్థి షేక్ మహ్మద్ రసూల్

- 200 మంది అనుచరులతో 50 కారులతో భారీ ర్యాలీ

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) మే 09:** ఖమ్మం జిల్లా తల్లాడలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటించారు. మిట్టపల్లి లో జరిగిన బహిరంగ సభ వేదికపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఖమ్మం ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ముస్లిం మైనార్టీ నేత షేక్ మహ్మద్ రసూల్ 200 మంది అనుచరులతో కేటీఆర్ చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకొని బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. అంతకుముందు మహమ్మద్ రసూల్ 200 మంది అనుచరులతో 50 కార్లతో ఖమ్మం నుండి తల్లాడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీలో మహ్మద్ రసూల్ కు సమచితమైన స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ రసూల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని విజన్ గల నాయకుడు కేసీఆర్ మాత్రమే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అది కేసిఆర్ కేటీఆర్ వల్లనే సాధ్యమని అందుకే బిఆర్ ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు తాతా మధు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైకల్యం శరీరానికి మాత్రమే లక్ష్యసాధనకు కాదు

- విద్యార్థులకు స్ఫూర్తి మధు కుమార్ -శభాష్.. మధు కుమార్ అంటూ కితాబు
- మధుకు, మధు తల్లిదండ్రులకు శాలువాతో సత్కారం చేసిన కలెక్టర్
- మధుకు ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తాం
- మధును సత్కారం చేసి కంప్యూటర్ అందజేసిన జిల్లా కలెక్టర్ ఎజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి** కాళ్లు, చేతులు కోల్పోయినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో పదో తరగతి పరీక్షల్లో 86 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన కంకోల్ గ్రామానికి చెందిన మధుకుమార్ ను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ మధు కుమార్ స్ఫూర్తిదాయాకమన్నారు. పదవ తరగతిలో ఎంతో కష్టపడి ఉత్తమమైన మార్కులు సాధించావని ఇదే స్ఫూర్తిగా ఉన్నత స్థాయి విద్యలో కూడా కష్టపడాలని అన్నారు. శభాష్ మధు కుమార్ అంటూ కితాబిచ్చారు. మధు కుమార్ ఉన్నత చదువుల కోసం ఎలాంటి సహకారం అయినా అందిస్తామన్నారు. మధు కుమార్ కు, వారి తల్లిదండ్రులకు శాలువా, పూల బొకే తో సత్కారం చేసి మధు కుమార్ కు కంప్యూటర్ అందజేశారు. కంకోల్ గ్రామాని కి చెందిన మధుకుమార్. కరెంటు షాక్ బారిన పడి మరణాన్ని జయించాడని, ఈ బాలుడు..ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఏకంగా 86 శాతంతో అంటే 500 మార్కులకు గాను 430 మార్కులు సాధించి వైకల్యం శరీరానికే కానీ లక్ష్యసాధన కాదని నిరూపించాడు అని పేర్కొన్నారు. స్నేహితుడి సాయంతో బడికి వెళుతున్న మధుకుమార్ చాలా దయనీయ పరిస్థితిలో నూ మధుకుమార్ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదనీ కుటుంబసభ్యులు, స్నేహితులు, గురువుల సహ కారంతో చదువు కొనసాగించాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మధు కుమార్ తల్లి తండ్రులు , కంకోల్ పాఠశాల ఉపాధ్యాయులు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో జామా మసీదు ఇమామ్ హాఫీజ్ మహమ్మద్ పక్రుద్దీన్ తాజ్ మృతి

- నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి
- అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలను అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** అనారోగ్యంతో బాధపడుతూ నారాయణపేట జామా మసీదు ఇమామ్ హాఫీజ్ మహమ్మద్ ఫక్రుద్దీన్ తాజ్ శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయంలో మరణించారు. నారాయణపేట జామా మసీదు ఇమామ్ హాఫీజ్ మహమ్మద్ పక్రుద్దీన్ తాజ్ మరణవార్త తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివదేహం వద్ద నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన అంత్యక్రియల నిమిత్తం భీష్మరాజ్ ఫౌండేషన్ తరపున 10వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని నారాయణపేట జామా మసీదు అధ్యక్షులు మహ్మద్ రఫిక్ చాంద్ కు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో ముస్లిం పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, జేవీ రావు, వై.సంతోష్, కృష్ణ యాదవ్, ఎం.సంతోష్ తదితరులు ఉన్నారు.

# తైక్వాండో కలర్ బెల్ట్ ల అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో శుక్రవారం తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్షలను శిక్షకులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బెల్ట్ లను మాస్టర్ పట్టెడ సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన క్రీడాకారులు రాబోయే పోటీ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. బెల్టులు పొందిన క్రీడాకారులు నిరంతర సాధనను కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లో బెల్ట్ లను 03, గ్రీన్ బెల్ట్ లను 04, బ్లూ బెల్లను 02, రెడ్ బెల్ట్ లను 01 సాధించారు. ఈ కార్యక్రమంలో కోచ్ పణింద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు పూర్తి

**సికింద్రాబాద్ క్రైమ్ మిర్రర్:** సికింద్రాబాద్ లోని శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు శుక్రవారము పూర్తిఅయినది ఉదయం దేవ స్థానము కార్యనిర్వహణాధికారి ఏ.సరేందర్ , దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అండాలు , బోయినపల్లి పోలీస్ ల పర్యవేక్షణలో దేవస్థానం హుండీలు లెక్కింపు చేశారు ఈ సందర్భంగా హుండీ లో నోట్ల రూపం లో 28,22,988,00 రూపాయలు, నాణెములు రూపంలో 1,84,600.00లు మొత్తం 30,07,588,00 రూపాయలు వచ్చినవి అని అంతేకాకుండా విదేశి కరెన్సీ రూపంలో 5 కెనడా డాలర్స్ 130 యూరప్ డాలర్లు రూపమా లో విరాళాలు వచ్చినట్లు ఆలయ నరేందర్ తెలిపారు , ఈ కార్యక్రమం లో దేవస్థాన అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు, దాతలు పాల్గున్నారు .

# మూడు కేసుల్లో 3.315 కేజీల గంజాయి పట్టివేత..

**-మూడు బైకుల స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్**

**సంగారెడ్డి , మె 9, క్రైమ్ మిర్రర్:** -సంగారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదు చేసి, 3.315 కేజీల గంజాయి ముగ్గురు వ్యక్తులను మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. 1.500 కేజీల గంజాయి కేసులో ఎస్సార్ నగర్ కు చెందినటువంటి సందీప్ ను అరెస్ట్ చేసి అతడి వద్దన ఉన్నటువంటి స్కూటీని సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బీరం కొండకు చెందినటువంటి సాయికుమార్ శ్రీకాంత్ ల వద్ద 1.200 కేజీల గంజాయిని పట్టుకొని వారి వద్ద ఉన్నటువంటి బైకును రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో 615 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు అతడి వద్ద ఉన్నటువంటి బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి సంగారెడ్డి పోలీసులకు గంజాయితోపాటు అప్పగించారు. గంజాయి పట్టుకున్నటువంటి దాడుల్లో వీణారెడ్డి బి గాంధీ సిఐ లో అనిల్ యాదయ్య ఎస్ఐలు ప్రహ్లాద్ కరీం యాదయ్య గోపాల్ రామారావు ఉమా మల్కయ్య కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. మూడు చోట్ల గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ హరి కిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.



# మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశం**

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి , క్రైమ్ మిర్రర్:** రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్నివెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు, తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. కొండాపూర్ మండలం, గొల్లపల్లి గ్రామంలో పీఏసీఎస్ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గోడౌన్, జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు, ఎన్ని రోజులకు తూకం జరిగింది, కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. జిల్లాలో రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటదివెంట ధాన్యం సేకరణ జరుపుతూ, మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలనిఅధికారులనుఆదేశించారు.దఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, పి ఎ సి ఎస్ డై రెక్టర్ లు, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి





**సంగారెడ్డి , మె 9 , క్రైమ్ మిర్రర్:** జిల్లా భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం జిల్లా కొండాపూర్ మండలం, గొల్లపల్లి, గ్రామం లో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరుపాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. రైతు లు సమర్పించిన దరఖాస్తులో భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన కొండాపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పుగా ఉండడం, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో మార్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద కొండాపూర్ మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగితా మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అంతక ుముందు కొండాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులఆన్లైన్ నమోదు ప్రక్రియ ను పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సదస్సులలో ఆర్డీఓ రవీందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.